క్లుప్తంగా

నేడు సబ్ ట్రెజరీ కార్యాలయం ప్రారంభం

పలాస: తహశీల్దారు కార్యాలయం పక్కన ప్రభుత్వం కొత్తగా నిర్మించిన సబ్‌ట్రెజరీ కార్యాలయాన్ని శనివారం ఉదయం 10 గంటలకు మంత్రి సీదిరి అప్పలరాజు ప్రారంభిస్తారని ఎస్.టి.ఓ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యాలయం కొన్నేళ్లుగా కాశీబుగ్గలోని ఒక అద్దె భవనం నడిచేదని, కొత్తగా భవనం నిర్మించినట్లు పేర్కొన్నారు.

మోడల్ స్కూల్లో ప్రవేశాలకు ఆహ్వానం

కంచిలి: మండలంలోని మఠంసరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో రానున్న విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.శివప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న విద్యార్థులు మార్చి 3 నుంచి 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో పేమెంట్ చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 21న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 5వ తరగతి సిలబస్‌తో తెలుగు/ఇంగ్లిష్ మాధ్యమాల్లో ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం వంద సీట్లు భర్తీ చేస్తామని చెప్పారు. పూర్తి వివరాలకు 9985975684, 8374433269నంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

రైతు రుణాల వడ్డీని గడువులోగా చెల్లించాలి

కంచిలి: రైతులు పీఏసీఎస్ ద్వారా తీసుకున్న రుణాలకు 7 శాతం వడ్డీ మొత్తాన్ని ఈ నెల 7లోగా చెల్లించి రుణాలు రెన్యువల్ చేయించుకోవాలని సీఈఓ బల్లెడ రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లేనిపక్షంలో వడ్డీ 13 శాతం, అసలు చెల్లించాల్సి ఉంటుందని, రైతులు గమనించాలని కోరారు.

స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు చర్యలు


ప్రిన్సిపాల్‌తో చర్చిస్తున్న తహసీల్దారు బాలమురళీకృష్ణ

టెక్కలి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రమైన టెక్కలిలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు శుక్రవారం తహసీల్దారు బాలమురళీకృష్ణ ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మతో చర్చించారు. మ్యాప్‌ను పరిశీలించారు. వీరితో పాటు సర్వేయర్ సూర్యారావు, వీఆర్‌ఓలు మల్లేశ్వరరావు, రామ్‌జీ ఉన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం


రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ దాస్

సోంపేట: రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. సోంపేట సచివాలయం-3 పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత వైద్య సహాయాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొర్లాం పీహెచ్‌సీ వైద్యాధికారి బి.సౌజన్య, సర్పంచ్ నగిరి ప్రభావతి, జూనియర్ అసిస్టెంట్ కిషోర్, పార్టీ నాయకులు సిర్మ, తంగుడు సురేష్, జక్కం రమేష్, ఈశ్వరరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ఔదార్యం


వృద్ధులకు ఆహార పొట్లాలు అందిస్తున్న విద్యార్థులు

కాశీబుగ్గ: పలాస మండలం రామకృష్ణాపురం సత్యసాయి పాఠశాల విద్యార్థులు ఔదార్యం కనబరిచారు. పాకెట్ మనీగా దాచుకున్న డబ్బులతో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని అనాథలు, యాచకులకు శుక్రవారం ఆహార పొట్లాలు అందజేశారు. చిన్నారులను స్థానికులు అభినందించారు.

వాటర్‌ఫిల్టర్ వితరణ


వాటర్ ఫిల్టర్ అందిస్తున్న దాతలు

కోటబొమ్మాళి: స్థానిక కొత్తమ్మతల్లి గుడిలో భక్తుల సౌకర్యార్థం కోటబొమ్మాళికి చెందిన లాడి ప్రవీణ్‌కుమార్ రూ.15వేలు విలువైన వాటర్ ఫిల్టర్‌ను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఈఓ వి.రాధాకృష్ణ, ప్రవీణ్‌కుమార్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

షిరిడీసాయికి ప్రత్యేక పూజలు

మందస: చిన్నబరంపురంలో శుక్రవారం షిరిడీ సాయి ధ్యానమందిరం 22వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయవాది మెట్ట కృష్ణారావు, వాయలపల్లి తాతారావు, మహేశ్వరరావు, లక్ష్మణరావు, భక్తులు పాల్గొన్నారు.

టీడీపీకి హామీల భయం

- అందుకే గ్యారంటీల పేరిట మభ్యపెడుతున్నారు
- 'మేము సిద్ధం...మా బూత్ సిద్ధం' సభలో ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాస్


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాస్

టెక్కలి : గత ఎన్నికల్లో టీడీపీ నాయకులు హామీల పేరు చెప్పి ప్రజల్ని దారుణంగా మోసం చేశారు.. ఇప్పుడు హామీ అంటే వారికి భయం పట్టుకుంది.. అందుకే గ్యారంటీ అంటూ కొత్తరకం నాటకానికి తెరతీశారని వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాస్ దుయ్యబట్టారు. టెక్కలిలో ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'మేము సిద్ధం మా బూత్ సిద్ధం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా అనేక రకాల సంక్షేమ పథకాలు తీసుకున్నారని, అందుకే వారంతా వైఎస్సార్‌సీపీకే మళ్లీ మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. పార్టీ విజయానికి బూత్ కన్వీనర్లే కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రంలో కుప్పం తరువాత టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సుమారు రూ.4361.91 కోట్లతో పోర్టు నిర్మాణం చేస్తున్నారని చెప్పారు. వైనాట్ 175 లక్ష్యంలో భాగంగా టెక్కలి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను, ఎంపీగా తిలక్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, మండల కన్వీనర్లు బి.హరి, టి.ఫాల్గుణరావు, ఎన్.సత్యరాజ్, నందిగాం ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు బి.మురళి, కె.గోవింద్, బి.మధు, నాయకులు చింతాడ గణపతి, వై.చక్రవర్తి, పి.చంటి, ఆర్.మల్లయ్య, కె.అజయ్, పి.రమేష్, ఎం.కిషోర్, జె.జయరాం, రవికుమార్‌రెడ్డి, బి.నాగేశ్వరరావు, పి.హేమలత, ఎస్.సాబతో, బి.తులసీరావు, వై.మన్మథరావు, పి.మోహన్, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు, నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యక్రమానికి హాజరైన బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు

ఆ బూత్‌లపై దృష్టి పెట్టాలి..



గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి తక్కువ ఓట్లు వచ్చిన బూత్‌లపై దృష్టి సారించాలి. ఆయా ప్రాంతాల్లో మన ప్రభుత్వంలో ఇచ్చిన సంక్షేమ పథకాలను మరోసారి ప్రజలకు వివరించాలి. బూత్ కన్వీనర్లు ప్రతీ రోజూ వారి పోలింగ్ బూత్ పరిధిలో పర్యటించాలి. రానున్న ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయానికి సమష్టిగా పనిచేద్దాం.

– పేరాడ తిలక్, వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి

బూత్ కమిటీ సభ్యులను నియమించాలి



నియోజకవర్గంలో 315 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఆయా బూత్ కన్వీనర్లు బూత్ కమిటీ సభ్యుల నియామకాలు వేగవంతం చేయాలి. వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉన్న ఓట్లతో పాటు తటస్థ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఎన్నికల కమిషన్ ఇచ్చిన అవకాశం మేరకు 80 ఏళ్లు దాటిన వారు, దివ్యాంగులు, కోవిడ్ బారిన పడిన వారు, ఇతర ప్రాంతాల్లో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఇస్తున్నందున ఫారం-12డితో వారికి అవకాశం కల్పించాలి.

– దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జి.

రిగ్గింగ్ బూత్‌లపై కలెక్టర్‌కు ఫిర్యాదు


కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: నియోజకవర్గంలో గత సార్వత్రిక ఎన్నికల్లో పలు బూత్‌లలో రిగ్గింగ్ జరిగిందని, మరోసారి అటువంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రిగ్గింగ్‌లకు అవకాశం కలిగిన పోలింగ్ బూత్‌ల జాబితాను కలెక్టర్‌కు అందజేశారు. ఈయనతో పాటు పార్టీ నాయకులు వై.చక్రవర్తి, టి.కిరణ్ ఉన్నారు.

కార్మిక బీమా చెల్లింపులపై క్షేత్రస్థాయి ఆడిట్


రాజపురంలో ఆడిట్ నిర్వహిస్తున్న డీఆర్‌పీ

కవిటి: మండలంలోని వివిధ గ్రామాల్లో గడచిన ఆర్థిక సంవత్సరాల్లో కార్మికబీమా పథకం ద్వారా పరిహారం పొందిన లబ్ధిదారులకు ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం బోర్డు చెల్లింపులపై శుక్రవారం క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. ఏపీ సోషల్ ఆడిట్ బృందం డీఆర్‌పీ వినోద్ కుమార్ రాజపురంలో పర్యటించి వివరాలపై ఆరా తీశారు. మండలంలో వివిధ గ్రామాల పరిధిలో 2018-19 ఆర్థిక సంవత్సరంలో చెల్లింపులు జరిగిన నాలుగు క్లెయిములు, అనంతరం చెల్లింపులు జరిగిన మరో 14 మంది లబ్ధిదారుల వివరాలపై ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్టు డీఆర్‌పీ తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు


వజ్రపుకొత్తూరు: పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

ఇచ్ఛాపురం/కవిటి/టెక్కలి/నందిగాం/వజ్రపుకొత్తూరు: ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో శుక్రవారం ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు, అధ్యాపకులు ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

జగనన్న పాలనే అభివృద్ధికి చిరునామా

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ


మఠంసరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాలా ముందంజలో నిలిపిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. శుక్రవారం పెద్దకొజ్జిరియా గ్రామంలో శివాలయం ప్రహరీ నిర్మాణానికి రూ.5లక్షలు జెడ్పీ నిధులతో శంకుస్థాపన చేశారు. మఠం సరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో రూ.77లక్షలు నిధులతో మనబడి నాడు - నేడు పథకం ద్వారా నిర్మించిన ఏడు అదనపు తరగతి గదులు, నారాయణబట్టి గ్రామంలో రూ.5లక్షలు జెడ్పీ నిధులతో నిర్మించిన బస్‌షెల్టర్‌ను ప్రారంభించారు. కుంబరినౌగాం పంచాయతీ కొనక, బురుపడ, సవర గోవిందపురం, గుడ్డివాడ గ్రామాల్లో జెడ్పీ నిధులు రూ.5లక్షలతో నాలుగు సామాజిక మండపాల నిర్మాణానికి జెడ్పీ చైర్‌పర్సన్ శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పెద్దకొజ్జిరియా, అంపురం, కుంబరినౌగాం, మఠం సరియాపల్లి సర్పంచ్‌లు పొందల ఢిల్లీరావు, మద్ది మోహిని, హరిబంధు జన్ని, కొణపల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, దుర్గాసి ధర్మారావు, తలగాన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు అధ్యాపకుడికి గోల్డ్‌మెడల్


పట్టా, గోల్డ్‌మెడల్ అందుకుంటున్న అధ్యాపకుడు రాళ్లపాటి లోకనాథం

కోటబొమ్మాళి: మండలంలోని చిట్టివలసకు చెందిన రాళ్లపాటి లోకనాథం 'తుమ్మల రామకృష్ణ రచనలు-సమగ్ర అధ్యయనం' అనే అంశంపై జరిపిన పరిశోధనలకు గాను తెలంగాణ గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఫిబ్రవరి 28న హైదరాబాద్‌లో జరిగిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సందర్భంగా పీహెచ్‌డీ పట్టాతో పాటు మేడపాటి అమ్మిరెడ్డి స్మారక స్వర్ణ పతకం అందుకున్నారు. లోకనాథం రాజమండ్రిలోని పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం సాహిత్యపీఠంలో తెలుగు అధ్యాపకునిగా పనిచేస్తున్నారు.

అనాథ వృద్ధుడికి ఆశ్రయం

పలాస: మండలంలోని తర్లాకోట బస్టాండ్ వద్ద కొంతకాలంగా అన్నపానీయాలు లేకుండా ఇబ్బందులు పడుతున్న అనాథ వృద్ధుడికి గ్రీన్ ఆర్మీ సభ్యులు అండగా నిలిచారు. సపర్యలు చేసి కోసంగిపురం అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. కార్యకర్మంలో గ్రీన్‌ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్, సభ్యులు హుస్సేన్, మహరణ, బి.టి.రావు పాల్గొన్నారు.

సందడిగా శివరాత్రి ఏర్పాట్లు


సింహద్వారం నిర్మిస్తున్న గ్రామస్తులు

కాశీబుగ్గ: పలాస మండలం సవరగోవిందపురం-సుబ్బిగుడ్డి గ్రామాల మధ్య స్వయంభూ లింగేశ్వర ఆలయం వద్ద శివరాత్రి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నెల 8న జరగనున్న మహాశివరాత్రి ప్రత్యేక దర్శనాలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ వంటి పనుల్లో కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, యువత నిమగ్నమయ్యారు. ప్రస్తుతం దేవాలయం మెట్ల మార్గం వద్ద సింహద్వారం పనులు చురుగ్గా సాగుతున్నాయి.

ఇంటి పన్నుల వసూలు వేగవంతం

నందిగాం: ఇంటి పన్నుల వసూలు వేగవంతం చేయాలని డీఎల్‌పీఓ ఐ.వి.రమణ సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం నందిగాం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈఓపీఆర్‌డీ రాజారావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు సత్వరం పూర్తి చేయాలన్నారు.

అందుబాటులో ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని సత్యసాయి విద్యావిహార్‌లో ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచారు. శ్వాసకోశ సంబంధిత సమస్యతో బాధపడుతున్న వారు అత్యవసర పరిస్థితుల్లో 7013223441 నంబర్‌కు సంప్రదించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం


పోటీలు ప్రారంభిస్తున్న ధనుంజయ్‌కుమార్

సంతబొమ్మాళి : మండలంలోని గొదలాం గ్రామంలో నందన్న ఆలయ 56వ వార్షిక సందర్భంగా శుక్రవారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షుడు, శివశక్తి యువజన సంఘం అధ్యక్షుడు పిలక ధనుంజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకమత్యానికి, స్నేహానికి, దేహదారుఢ్యానికి, మానసిక ప్రశాంతతకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. అనంతరం కొండాపూర్- ఉదయపురం, అయోధ్యపురం- శివరాంపురం, రాయవలస - కొత్తపేట జట్లు తలపడ్డాయి. రిఫరీలుగా కె.గవరయ్య, పి.శివాజీ, పి.లచ్చయ్య, ప్రసాద్, బి.నారాయణ, డి.మల్లేష్‌లు వ్యవహరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులు సేవాగుణం అలవరుచుకోవాలి

టెక్కలిరూరల్ : విద్యార్థి దశ నుంచే సేవాగుణం పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని టెక్కలి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ అన్నారు. శుక్రవారం రావివలసలో డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్-1 ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో ప్రత్యేక సేవా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారం పాటు శిబిరం ద్వారా చేపట్టాల్సిన సేవలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సతీష్‌కుమార్, సర్పంచ్ ఎస్.బాలకృష్ణారావు, ఎంపీటీసీ ఎం.కిషోర్, హెచ్‌ఎం బి.వెంకటరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.గొల్ల, బి.లూక్‌పాల్ పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

కాశీబుగ్గ: కాశీబుగ్గ మారుతీనగర్‌లో వైఎస్సార్ సీపీ యువజన కార్యాలయాన్ని శనివారం ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ మల్లా రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో జరగనున్న ప్రారంభోత్సవానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

బ్యాంకు సేవలపై అవగాహన


మాట్లాడుతున్న బ్యాంక్ అధికారులు

సంతబొమ్మాళి: దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నౌపడ స్టేట్‌బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ దాశరథి గంగరాజు మాట్లాడుతూ బ్యాంకు సేవలు, సైబర్ నేరాలు, ఓటీపీ మోసాలు, అటల్ పెన్షన్ యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్, బంగారు నగలపై రుణాలు, వివిధ వర్గాలకు చేకూరుస్తున్న బ్యాంకు స్కీములు తదితర అంశాలను వివరించారు. అనంతరం విభూతి బ్రదర్స్ మ్యాజిక్ షో నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కోత చైతన్య, బ్యాంకు అధికారి బాలకృష్ణ, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, లక్ష్మి, తిరుపతిరావు, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, కృష్ణవేణి, రోజా పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స బాక్సుల ఏర్పాటు


బాక్సులు ఏర్పాటు చేస్తున్న డీటీ, జేసీఐ ప్రతినిధులు

ఇచ్ఛాపురం: పట్టణంలోని బస్టాండ్‌లో కలాశీ యూనియన్ కార్యాలయం, ఆర్టీసీ కాంప్లెక్సుల ఆవరణలో జేసీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రథమ చికిత్స బాక్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ గురుప్రసాద్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఆసరాగా నిలుస్తాయని చెప్పారు. కార్యక్రమంలో జేసీఐ అధ్యక్షుడు షణ్ముఖరావు, సభ్యులు ఢిల్లేశ్వరరావు, జయదేవ్, స్వరూప్, మల్లేష్ పాల్గొన్నారు.

ప్రజల్లోకి పథకాల లబ్ధి

- ప్రభుత్వ మేలును ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలి
- రానున్న ఎన్నికలు ఎంతో కీలకం
- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి అప్పలరాజు


బుడారిసింగిలో ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు


ముర్థమేఖోలో సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అప్పలరాజు

మందస : వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి, మేలును ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని రాష్ట్ర పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మందస మండలం బుడారిసింగి పంచాయతీలో ముర్థమేఖో, బుడారిసింగి గ్రామాల్లో సామాజిక భవనాలు, ప్రయాణికుల విశ్రాంతి భవనాలకు శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి పల్లెనూ అభివృద్ధి చేశామని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. కొన్ని పథకాలు నేరుగా లబ్ధిదారులకు ఖాతాల్లోకి వెళ్తుండటంతో ఏ పథకంతో లబ్ధి పొందారో కొందరికి తెలియడంలేదన్నారు. నాయకు లు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించాలన్నారు. రెండేళ్లపాటు కోవిడ్ కష్టాలను చవిచూశామని, ఆపత్కాలంలోనూ సీఎం జగన్‌మో హన్‌రెడ్డి ప్రజలకు మేలు చేశారని గుర్తు చేశారు. మూడేళ్లపాటు రాష్ట్ర ప్రగతికి ఎంతో కృషి చేశామ న్నారు. ప్రతి పక్షాల హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి సుమారు 65 ఏళ్లు కాగా.. 60 ఏళ్ల పాటు గౌతు కుటుంబానికే ప్రజలు పట్టం కట్టారని, అయినా గౌతు కుటుంబం ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిందని, అభివృద్ధి చేయలేకపోయిందన్నారు. గత ఎన్నికల ముందు ప్రతి గ్రామంలో గౌతు కుటుంబం వేసిన రాళ్లు సమాధి రాళ్లుగా దర్శనమిచ్చేవని, అదే ప్రాంతంలో మంత్రి అప్పలరాజు ఆధ్వర్యంలో వేసిన శంకుస్థాపన, ప్రారంభోత్సవ శిలాఫలకాలు అభివృద్ధికి సూచికలుగా నేడు కనిపిస్తున్నాయని వివరించారు. బుడారి సింగి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దామన్నా రు. ఈ ఎన్నికలు ఎంతో కీలకమైనవని, పొరపాటు న చంద్రబాబు అధికారంలోకి వస్తే జగనన్న ప్రభు త్వం అందిస్తున్న పథకాలను రద్దు చేస్తారన్నారు. మీకు మేలు జరిగిందని భావిస్తే.. వైఎస్సార్ కాంగ్రె స్ పార్టీ ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకురావాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవా లన్నారు. సర్పంచ్ సురేష్‌కుమార్ పాణిగ్రాహి మాట్లాడుతూ ఇది ఎన్నికల సభని, బుడారిసింగి నుంచి సమరశంఖారావాన్ని మంత్రి అప్పలరాజు పూరించారని చెప్పారు. కుటుంబ పాలనలో నలిగిన ఈ ప్రాంతానికి మంత్రి సీదిరి ఆణిముత్యంలా దొరికారన్నారు. రానున్న ఎన్నికలో ప్రతి ఒక్కరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దాన య్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, జిల్లా కార్యదర్శి దల్లి జానకిరావురెడ్డి, ఎంపీటీసీ సీర లోకనాథం, కంచిలి ఏఎంసీ చైర్మన్ బతకల మోహన రావు, జేసీఎస్ కన్వీనర్ చింతాడ గణపతి, సర్పంచ్ లు కర్రి గోపాలకృష్ణ, దుంపల వైకుంఠరావు, గున్న రమణ, తలగాన చంద్రశేఖర్, పార్టీ నాయకులు మార్పు కృష్ణమూర్తి, త్రినాథ్‌చౌదరి, బృందావన్ గౌడ, నాగేశ్వర బృందావన్, పంచాయతీరాజ్ ఏఈ కణితి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.